నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
ఖమ్మం
మంగళవారం 14 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 14, 2023
KHAMMAM
పేజీలు : 12
PAGES



పినపాక, భద్రాచలం సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు

# బీఆర్ఎస్‌తోనే మన్యం అభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

- మానవతా దృక్పథంతో గిరిజనులపై కేసులు ఎత్తివేయించాం..
- గూడేలు, తండాలను పంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్వయం పాలన పగ్గాలు అందించాం
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కల్ల..
- ఆ పార్టీ నేతల వాగ్దానాలు పచ్చి అబద్ధాలు
- భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

వివరాలు 12లో..

## పోడు భూములకు పట్టాలు ఇచ్చింది మా ప్రభుత్వమే..

'సీతారామ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే జిల్లా ప్రజల సాగునీటి కష్టాలు పూర్తిగా తీరుతాయి. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ శుద్ధజలం పంపిణీ చేస్తున్నాం. తండాలు, ఆదివాసీ గూడేలు పంచాయతీలుగా మారాయి. గిరిజనుల దశాబ్దాల పోడు పట్టాల కల బీఆర్ఎస్ హయాంలోనే నెరవేరింది. రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే. బీఆర్ఎస్‌తోనే మన్యం అభివృద్ధి సాధ్యం' అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. భద్రాద్రి జిల్లా దమ్మపేట మండల పరిధిలోని అప్పారావుపేటలో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు.

*- ఖమ్మం, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*






మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



ప్రజలకు అభివాదం చేస్తున్న భద్రాచలం నియోజక వర్గ అభ్యర్థి తెల్లం వెంకట్రావు

## పినపాక, భద్రాచలానికీ.. దళితబంధు

- రైతుబంధు, రైతుబీమా తెచ్చిందీ, ఇస్తున్నదీ తెలంగాణ సర్కారే
- నాడు మంచం పట్టిన మన్యంలో నేడు మెరుగైన వైద్య సేవలు
- ధరణిని తీసేస్తామంటూ కాంగ్రెసోళ్లు కారుకూతలు కూస్తున్నారు
- భద్రాచలంలో గోదావరి కరకట్టకు రూ.1,000 కోట్లు ఇచ్చాం
- పార్టీల విధానాలు, అభ్యర్థుల గుణగణాలను చూసి ఓటేయాలి
- పినపాక, భద్రాచలం ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

'పినపాక, భద్రాచలం నియోజకవర్గాలకూ దళితబంధు పథకాన్ని వర్తింపజేస్తాం. ఇదేగాక భద్రాచలానికి వరద ముంపు రాకుండా రూ.1,000 కోట్ల నిధులతో నిర్మించే కరకట్టకు నేనే శంకుస్థాపన చేస్తాను. రెండు నియోజకవర్గాల్లో రెండు రోజులు ఉండి ఇక్కడి ప్రజల సమస్యలను పరిష్కరిస్తాను. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామంటూ కాంగ్రెసోళ్లు కారు కూతలు కూస్తున్నారు. ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించి వారినే బంగాళాఖాతంలో కలపాలి. ధరణి వల్లనే భూములపై రైతులకు సర్వ హక్కులూ వచ్చాయి' అని ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురంలో సోమవారం నిర్వహించిన పినపాక, భద్రాచలం నియోజకవర్గాల సీఎం ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రసంగించారు.

*– భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ)*

12వ పేజీలో



దమ్మపేటలో ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం

## ఆదివాసీ ప్రాంతాల్లో సీఎం సభలు అదుర్స్

### రెండు ఆశీర్వాద సభల్లోనూ జన ప్రవాహం

2

- సీఎం కేసీఆర్ ప్రసంగానికి ప్రజల హర్షధ్వానాలు
- అభిమాన నేతను చూసేందుకు తరలివచ్చిన ప్రజలు